# కనువిప్పు

రచన :-

—బి. విద్యాసాగర్

"ఏమిటో బ్రదర్ ! ఎంత సంపాదించినా, చేసిన అప్పులు తీర్చలేకుండావున్నాను. వచ్చే జీతం మొదటి వారంలోనే కర్చయిపోతున్నది. ఏమిచేయాలో తోచకుండావుంది" అన్నాడు రాజారావు,

"ఏదైనా పార్ట్‌టైమ్ జాబ్ చూసుకో! సాయంత్రం ఆఫీసులో పని కాగానే యింటికి వెళ్ళేముందు యెక్కడయినా వొక గంట పార్ట్ టైమ్ జాబ్ చేస్తే, నీసమస్య కొంత వరకు తీరవచ్చును" అన్నాడు తోటి గుమస్తా రామారావు.

"నువ్వు చెప్పేది బాగానేవుంది! కానీ మనకు పార్ట్‌టైమ్ జాబ్ యిచ్చేవాళ్ళు యెవరున్నారు ?"

"ఏదైనా ట్యుటోరియల్ కాలేజీలో వొక గంటసేపు పాఠాలు చెప్పేందుకు యేర్పాటుచేసుకో ! ప్రయత్నిస్తే దొరకక పోదు" అన్నాడు రామారావు

"బాగుంది నీ సలహా! ప్రయత్నించి చూస్తాను" అన్నాడు రాజారావు. ఈ సంభాషణ శ్రద్ధగా వింటున్న నాగభూషణం పెద్దగా నవ్వాడు. నాన్సెన్స్! పగలల్లా చచ్చేటట్లు ఆఫీసులో పనిచేశాక యింకా వోపిక యెక్కడుంటుందోయ్, మరొకచోట పనిచేయడానికి! .. ఇంతకంటే చచ్చు సలహా మరొకటి వుండదు నేను ఒక బ్రహ్మాండమైన సలహా చెప్తాను. నీకు యిష్టమైతే. నాసలహా పాటించు... నీసమస్య శాశ్వతంగా పరిష్కారం అయిపోంది" అన్నాడు

"ఏమిటోయ్ నీ సలహా!" అన్నాడు రాజారావు.

"చెపుతాను! ఈ సలహా పాటించాలంటే. నీకు గుండె ధైర్యం వుండాలి ఎటువంటి వొడుదుడుకులు వచ్చినా భయపడకూడదు. తెలిసిందా!"

"అదేమిటో చెప్పవోయ్? నీ వుపన్యాసం తర్వాత తీరికగా యిద్దువుగాని" అన్నాడు రాజారావు.

"తొందర పడతావేం! చెపుతున్నాను వుండు! నేను జల్సాగా డబ్బు ఖర్చుపెడుతూ వుంటాను, నాదగ్గర యెప్పుడు, డబ్బు వుంటుంది... ఎలా వుంటోంది! "అని ప్రశ్నించాడు నాగభూషణం.

"ఆదా సంగతి ! ఏమిటో అనుకున్నాను, నీకు, నీ సలహాకు ఒక నమస్కారం ! నన్ను యిలా బ్రతకనీయ్? నాకు వచ్చే జీతం యింటి ఖర్చులకే చాలడంలేదు. ఇంకా పేకాట, రేసస్ వంటి వ్యసనాలు అలవాటు చేసుకుంటే యెందుకూ పనికిరాకుండా పోతాను" అన్నాడు రాజారావు.

"అక్కడ నువ్వు పొరపాటు పడుతున్నావు!... ఇవి వ్యసనాలు కావు బ్రదర్ !... సులభంగా సునాయాసంగా డబ్బు సంపాదించడానికి మార్గాలు! నీవంటి పిరికివాళ్ళు దేనికి తెగించలేరు. జీతం రాళ్ళతో తృప్తిపడటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ. యెప్పుడూ అప్పులతో, బాధలతో. దిగులుపడుతూ వుంటారు. అలాంటివాళ్ళు యెందుకూ పనికిరాని వాళ్ళు! మనిషికి కొంత గుండెధైర్యం. సాహసం కావాలి! అంతేకానీ, నిరాశావాదిగా యింట్లో చేతులు ముడుచుకు కూర్చోరాదు. నన్ను చూడు! నేను రోజూ రెండుమూడు వందలు సంపాదిస్తు వుంటాను. పేకాటలో డబ్బుపెట్టి ఆడటంఅంటే నాకు మొదట్లో చాలా భయంగా వుండేది! కాని కొన్నాళ్ళకు, ఆటలో చాలా అనుభవం సంపాదించాక యిది నాకొక సంపాదన అయిపోయింది. ఎప్పుడయినా ఒకరోజు వందరూపాయలు పోయినా, మర్నాడు మూడువందలు కొట్టుకుంటాను. అంతేకానీ, డబ్బు పోయిందే అని బాధపడుతూ. మర్నాటినుంచీ ఆడటం మానేయడంలేదు అలాగే రేసెస్‌కు వెళ్తున్నానంటే యెందుకు వెళ్తున్నానంటావ్! నాకు కొందరు ఫ్రెండ్స్ వున్నారు. వాళ్ళు ముందుగానే! యే గుర్రం గెలుస్తుందో చూచాయగా చెపుతారు. వాళ్ళఅంచనాలు సామాన్యంగా తప్పవు, ప్రతిసారి రెండుమూడువందలు కళ్ళ చూస్తాను దేనికయినా ధైర్యం, సాహసం వుండాలోయ్"! అన్నాడు నాగభూషణం,

రాజారావుకు ఆశ కలిగింది. పేకాటను గురించిన వివరాలు, క్లబ్ నిబంధనలు అన్ని అడిగాడు. నాగభూషణం వివరాలుగా చెప్పాడు. రాజారావు యింటికీ వెళ్ళిగాని, ముందుగా ఈ విషయాలన్ని భార్యకు చెపుదామా అనుకొని, మళ్ళీ ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. చెపితే, పిరికిసుందు

( తరువాయి 14 పుట )

(6వ పుట నుండి)

నూరిపోస్తుంది. ఇలాంటి వాటిజోలికి పోవద్దని హితోపదేశం చేస్తుంది.

ఈనెల ఒకటవ తారీకున జీతం రాగానే. నాగభూషణంతోపాటు. క్లబ్‌కు వెళ్ళాడు రాజారావు. కొద్దిగా భయం వేసింది కానీ, వెంటనే ధైర్యం తెచ్చుకున్నాడు. మొదటి రోజునె అతనికి ఆటలో కలిసివచ్చింది. యాభై రూపాయలు సంపాదించాడు. ఆరోజు రాత్రి యింటికి ఆలస్యంగా వెళ్తె, భార్య జానకి అడిగింది, "ఏమిటండీ! ఈ వేళ ఇంత ఆలస్యంగా వచ్చారు!"

"ఇవేళ ఒక ట్యుటోరియల్ కాలేజీలో ఒక గంటసేపు పాఠాలు చెప్పడానికి యేర్పాటు చేసుకున్నాను." అన్నాడు

"బాగానేవుంది! పగలల్లా ఆఫీసులో పనిచేశాక యింకా మీరు పాఠాలు యేమి చెప్పగలరండీ!"

"ఏమి చేయమంటావ్! వచ్చే జీతంచాలడంలేదు. అందుకని ఈ యేర్పాటు చేసుకున్నాను."

"సరే కానిండి!" అంది జానకి

మర్నాడు రాజారావు ఆటలో వందరూపాయలు సంపాదించుకున్నాడు. అప్పటికి ఈ సంతోష వార్త భార్యకు చెప్పకూడదనే నిశ్చయించుకున్నాడు. ఇంటికివెళ్తు. బజారులో ఒక టెర్లిన్ షర్ట్, భార్యకు ఒక మంచి చీరకొన్నాడు మిగతా డబ్బు జాగ్రత్తగాప్యాంటు వెనక జేబులో దాచి యిల్లు చేరుకున్నాడు. వెళ్ళగానే పొట్లాలు భార్యచేతికి యిచ్చాడు.

"ఎప్పుడూ డబ్బుకు యిబ్బంది పడుతుంటే, యింత ఖరీదుపెట్టి యివి యెందుకు కొన్నారు? అయినా మీకు ఈ డబ్బు యెక్కడ నుంచి వచ్చింది," అని అడిగింది జానకి పొట్లాలు విప్పతీసి చూసి

"ఈవేళ ట్యుటోరియల్ కాలేజీ వాళ్ళదగ్గర యాభై రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నాను" అన్నాడు రాజారావు

జానకి మరేమి ప్రశ్నించలేదు. నిజమే కాబోలుననుకొంది. కానీ మర్నాడు, రాజారావు స్నానం చేస్తువుండగా జానకి వాకిట్లోకి వచ్చిన కూరలవాడిదగ్గర కూరలు కొని, డబ్బులకోసం భర్త ప్యాంటు జేబులు వెదుకుతుంటే, వెనుక జేబులో యాభై రూపాయలు కనిపించాయి. జానకికి అనుమానం కలిగింది. మిగతా జేబులు చూస్తుంటే, చిల్లర డబ్బులు దొరికాయి. దానితో కూరలవాడిని పంపించి, మళ్ళీ గదిలోకి వచ్చి భర్తగుడ్డలు పెట్టుకునే పెట్టె సోదాచేసింది, అందులో మరొక యాభై రూపాయలు దొరికాయి. అంటే ట్యుటోరియల్ కాలేజీవాళ్ళు 100 రూ॥ అడ్వాన్సుగా యిచ్చారా? వచ్చి అబద్ధం! ఇందులో యేదో గుడుపుటాణీ వుంది. అడిగి తెలుసుకోవాలి. జానకి మళ్ళీ గుడ్డలు సర్దుతూవుంటే, రాజారావుస్నానం ముగించుకుని, గదిలోకి వచ్చాడు. వస్తునే, "ఏమిటి? నా పెట్టి సవరిస్తున్నావు! కొంపతీసి ఆఫీసు కాగితాలు యేమి తీయతేదుగదా!" అన్నాడు ఆదుర్దాగా

జానకి నవ్వుతూ "మీరు క్రొత్తగాచేరిన ఆఫీసుకు సంబంధించిన కాగితాలు తీశాను... ఏం! అలా ఖంగారు పడుతారు?"

"భలే దానివే! క్రొత్తగా చేరింది ఆఫీసులోకాదు. ట్యుటోరియల్ కాలేజిలో" అన్నాడు రాజారావు

"బుకాయించకండి! నాకంతా అర్థమయింది. మీరు డబ్బు సంపాదించడానికి యేదో అడ్డదారి కనిపెట్టారు...నిజం చెప్పండి అంది!"

"అడ్డదారిలేదు, నిలువుదారిలేదు! ఒక స్నేహితుడిదగ్గర వంద రూపాయలు అప్పు తీసుకున్నాను"

"దేనికి! ఇప్పుడు అవసరం యేమి వచ్చింది!"

"ఏమిలేదు! కొన్ని చిల్లర అప్పులు తీరుద్దామని..."

"ఎందుకు, వూరికే అబద్ధం ఆడతారు! మీరు నిజం చెప్పకపోతే నామీద వొట్టు!" అంది జానకి

( తరువాయి 2 పుట )

మంచి వార్త

హోమియోపతి, ప్రకృతివైద్యముల వల్ల సాధ్యము కాక వదిలివేయబడిన అన్ని వ్యాధులకు కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్సవల్ల దేహము లోని వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యవ్వనము కలుగును లావుపాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగాను చేయబడుదురు వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒకరూపాయిపంపవలెను

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోష్టు;
విశాఖపట్నం-3

( 14వ పుట నుండి )

'అహా! ఏమీలేదు! ఈ మధ్య ఒక స్నేహితుడు బలవంతంచేసి వాళ్ళ క్లబ్బుకు తీసుకువెళ్ళాడు. అక్కడ నేనుకూడా ఆటలో కూర్చుంటే, బాగా కలిసివస్తోంది. అదీ సంగతి! నేను యెవరిదగ్గర అప్పు తీసుకోలేదు.''

ఏమిటీ! డబ్బుపెట్టి చీట్లపేక ఆడుతున్నారా! ఇక మీరు బాగుపడ్డట్టే? చాలుకానీ, ఈరోజునుంచి మళ్ళీ యెప్పుడు ఆ క్లబుకు వెళ్ళమాకండి?''

"ఊరికే, అలా భయపడతావెందుకు? డబ్బు పోగొట్టుకుంటుంటే, నేను మాత్రం యెందుకు ఆడతాను? కలసి వస్తున్నది కనుకే ఆడుతున్నాను'' అన్నాడు రాజారావు

''ఏమయినా, మీరు ఆ క్లబ్‌కి వెళ్ళడం నాకు యిష్టంలేదు. మీకు కోపం వచ్చినాసరే?'' అంది జానకి

* * *

మానవుడు యేదైనా వ్యసనం అలవాటు చేసుకోకుండా వుండాలేకానీ, అలవాటుచేసుకున్నాక దానికి దాసుడయిపోతాడు. ఒక వ్యసనం మరొకదానికి దారి తీస్తుంది. రాజారావు, యింతవరకు అలవాటు లేనిది సిగరెట్లు కాల్చడం అలవాటు చేసుకున్నాడు. బార్‌కి స్నేహితులతో వెళ్ళి రోజూ బీర్, విస్కీ సేవిస్తున్నాడు. ఇక రేసెస్ సీజన్‌లో ఒక్క పందెంకూడా విడిచిపెట్టకుండా, ప్రతిసారి రెండు, మూడు వందలు సంపాదించడమో, పోగొట్టుకోవడమో జరుగుతోంది. రాజారావుకు నిజాయితీగా ఆఫీసులో పనిచేసి, వచ్చే జీతంతో తృప్తిగా జీవించడం అవివేకం, అర్ధరహితం అనిపించింది. అడ్డదారిన సునాయాసంగా సంపాదిస్తే తప్ప తను సుఖంగా, హాయిగా బ్రతుకలేననే భ్రమ కలిగింది. దానితో ధనదాహం కలిగింది.

రోజులు యెల్లకాలం ఒకలాగ వుండవు. రాజారావుకు జూదంలో దురదృష్టం యెదురైంది. అయినా అతను లెక్కచేయలేదు నాగభూషణం సలహా ప్రకారము డబ్బు పోతున్నప్పుడే మనిషి ధైర్యంగా వుండాలి అని మనస్సును సమాధానపరచుకున్నాడు. పేకాటలో డబ్బు పోతుంటే, ఆడబ్బు యెలాగయినా తిరిగి రాబట్టుకోవాలనే ఆందోళన యెక్కువయింది. ఆ ఆందోళనలో యింట్లోవున్న డబ్బు అంతా భార్యకు చెప్పకుండా తీసుకువెళ్ళి ఆటలో పోగొట్టుకుంటున్నాడు. లోగడ సంపాదించినదంతా పూర్తిగా పోయింది. ఎప్పుడయినా ఒక రోజు ఆటలో ఒక వందరూపాయలు గెలిచినా, మర్నాడు మళ్ళీ పోగొట్టుకుంటున్నాడు.

ఒక నెల జీతం రాగానే, ఆ రాత్రి పేకాటలో డబ్బంతా పోగొట్టుకున్నాడు. వట్టి చేతులతో యిల్లు చేరుకున్నాడు. జానకి ఆదుర్దాగా "ఏమండీ! ఇవేళ మీకు జీతాలు యిచ్చారుకదా! ఏది, నా చేతికి యివ్వలేదేమిటి! అంది. మామూలుగా ప్రతీనెలా ఫస్టుతారీకు జీతం తీసుకుని, యింటికిరాగానే భార్యచేతికి యిచ్చేవాడు. అటువంటిది ఈనెల యివ్వకపోతే, జానకి ఖంగారు పడింది.

"ఏమయింది. జీతం యింటికి పట్టుకురాలేదేమిటి! పేకాటలో పోగొట్టుకున్నారా! అంది

రాజారావు మాట్లాడలేదు, మౌనంగా తలవంచుకున్నాడు. కోపంగా "ఏమి, మాట్లాడరేమి! ఈ నెల జీతం తీసుకువెళ్ళి పేకాటలో పెట్టారు... సిగ్గులేదూ! ఈ నెల మనకు యెలా గడుస్తుంది! తిండి మానేసి పస్తులు వుందామా! మనకు ఈరోజుల్లో అప్పుకూడా పుట్టదే! మీ వ్యవహారం అంతా తెలిసిన వాళ్ళు యెవరూ మనకు అప్పు యివ్వరు," అంది

రాజారావు మౌనంగా కిటికీ దగ్గరనుంచొని బయటకు చూస్తున్నాడు, "మాట్లాడరేమండీ! మీకు చీమకుట్టినట్లయినా లేదు ఈ నెల యెలా గడుస్తుంది. విషం మింగుదామన్నా యింట్లో నయాపైస లేదు," అంది యేడుస్తూ

"ఏడవకు జానకి! ఈ వేళ నాకు అదృష్టం కలసిరాలేదు. అందువలన డబ్బు పోయింది, భయపడకు! రేపు మళ్ళీ సంపాదిస్తాను. నాకు యిలా ఆటలో పోవడంమామూలే! అన్నాడు రాజారావు.

"ఎప్పుడయినా ఆటలో ఒకసారి పోతూవుంటుంది, దానికి ఖంగారు పడకూడదు."

''మీరేమి యెన్ని కబుర్లయినా చెపుతారు! ఎక్కడయినా గుక్కెడు విషం పట్టుకురండి. ఇద్దరం త్రాగుదాము. పీడవదలిపోతుంది. రేపు యెలా గడుస్తుందని దిగులుపడనక్కరలేదు."

( తరువాయి 15వ పుట )

( 2వ పుట నుండి )

"ఛ! అదేమి మాటలు! కష్టాలు వచ్చినప్పుడే మనం ధైర్యంగా వుండాలి. నువ్వు బాధ పడకు! రేపు తెలికగా మూడువందలు సంపాదించుకువచ్చి నీకు యిస్తాను. సరేనా!"

"ఎన్నాళ్ళు మీరిలా ఆత్మ వంచన చేసుకుంటారు! రేపటి రోజుపై మీకున్న నమ్మకం' ఆశ నాకు లేదు: కీడెంచి మేలెంచమన్నారు, ఒకరోజు ఆటలో గెలిస్తే యెల్లకాలం కలసివస్తుందా! జీవితాన్ని లాటరిగా మార్చి. మీరు రోజూ డబ్బు పోగొట్టుకుంటుంటే గేమసి పట్టనట్లు చూస్తూ వూరుకోలేను. మీరు యికనుంచి పేకాటకు కానీ, గుర్రపు పందేలకుకానీ వెళ్తె నన్ను చంపుకుతిన్నంతపట్టు! దేవుడు మీద ప్రమాణంచేసి, యిక వాటి జోలికి పోనని చెప్పండి." అంది జానకి యేడుస్తూ

"బాధ పడకు జానకీ! మనకు యిప్పుడు రోజులు బాగాలేవు."

"అవును! బాగాలేవు! ఇక ముందు బాగుంటుందనే నమ్మకం కూడా లేదు ..ఇదిగో! నా మెళ్ళో వున్న నగలు తీసియిస్తాను, వాటిని అమ్మేసి రేపు పేకాటలో మళ్ళీ పోగొట్టుకునిరండి!" అంది జానకి మెళ్ళో గొలుసు తీసి అతనికియిస్తూ

రాజారావు చాలా బాధపడ్డాడు అతనికి కనువిప్పు కలిగింది కళ్ళు అశ్రుపూరితలయినాయి. జీవితంలో అడ్డదారిన డబ్బు సంపాదించుకోవడం అవివేకం అని గ్రహించాడు.

"రేపటినుంచి పేకాటకుగానీ, రేసెస్‌కుగానీ వెళ్ళను.. సరేనా?" అన్నాడు రాజారావు వెక్కి వెక్కి యేడుస్తూ.

★

( 12వ పుట నుండి )

జవాబిద్దామని అనుకున్నా ఆయనలోని తనకిష్టం కాని అలవాట్లని భరించలేక పోయేది ఆయన్ని మార్చటం తనవల్ల కాలేదు: పోనీ భరించేశక్తి తనకిలేదు. పర్యవసానం ఘర్షణమాత్రమే.

ఈ ఘర్షణలో తమ పిల్లల సమస్య అని ఇరికించకుండా అన్నింటికీ తనే రాజీపడి ఒకవిధంగా ఆయనలోని అలవాట్లు వృద్ధిచేశానేమో? అనే అనుమానం ఒక్కక్షణం పీడించినా అఖరికి తనకి తనేసంతృప్తిపడేది "కాదు కాదు నేను చేసిందే సరైంది- లేకుంటే... సంసారం ఉక్రమంలో నడిచేదా? నా జీవితంలో యెంత అసంతృప్తివున్నా- నాపిల్లల భవిష్యత్తు బాగుండాలి- "ఇలా ఆలోచించే జీవితంలో మూడు వంతులు "రాజీ" పడింది జానకమ్మ- పిల్లలంతా పెద్దవాళ్ళు- యెవరిగమ్యం వైపు వాళ్ళు ముందుకు సాగింతర్వాత తిరిగి... తమరిద్దరూ వంటరివాళ్ళయి పోయారు- ఇలాంటప్పుడు భర్తనుంచి యేకాస్త అప్యాయత లభించినా జానకమ్మ మన స్థితి ఇలా మారివుండేది గాదు- ఆది నారాయణగారికి ఇవన్ని ఆలోచించే అలవాటూలేదు ఆయనకి అర్థమూ కాదు- తనని యేదో "తెలిక" పరిచి ప్రతిదానికి ఎంచపరుస్తోంది గనుక దూరంగావుంచితే తలతిరిగి వస్తుంది- అలా వచ్చినప్పుడే మూర్ఖాం అనుకుంటాడు ఆయన-

అఖరి కొడుకూకోడలూ ఆరోగ్యంగా వుంటున్నందుకు ఆయన చాలా సంతోషించాడు- అంతకు ముందు క్లబ్బుకి వెళ్ళటం అక్కడ డబ్బు పెట్టి పేకాడటం అలవాటు పడ్డాడు వాసు- విమల యెంతచెప్పినా వినక "సొసైటీ తప్పదు" అనేవాడు- లోపల లోపలే కుమిలిపోయేది విమల- అర్ధరాత్రి వరకూ భర్తరాకకోసం యెదురు చూస్తూ అలాగే కూర్చునేది... పగలంతా ఆఫీసువర్కు- రాత్రి... సరైన టైముకి నిద్రలేకపోవటంతో వాసు ఆరోగ్యం దెబ్బతిన్నది... విమల కన్నీళ్ళకి అంతులేదు- కలవులో ఇంట్లోనే వున్న కొన్నిరోజుల్లోనే భార్య... పడుతున్న దిగులు... స్త్రీ... తన సర్వస్వంగా యెంచే భర్తఆరోగ్యం... అలవాట్లు అన్నింటికి కోపం... యెంత తపించిపోతుందో అర్థంచేసుకున్నాడు- వాసు... అలవాట్లని... కాస్తమార్చుకున్నాడు- క్లబ్బుకి వెళ్ళినా రెండు గేములు టెన్నిస్ ఆడి... ఆ తర్వాత పేపర్ చూసి... స్నేహితులతో సరదాగా కాస్సేపు కబుర్లుచెప్పి ఇంకా టైమువుంటే టేబుల్ టెన్నిస్ కాస్సేపు ఆడి... 9 గం॥ ఇల్లు చేరుకునేవాడు- అలా వచ్చేసినప్పుడు... విమల కళ్ళల్లో కిపుడేసంతృప్తి అతనికి యెంతో హాయి యిచ్చేది- భోజనం చేసి... విమలచెప్పే కబుర్లువింటూనే కాస్సేపు అర్జంట్ "వైల్పు" చూసుకుని హాయిగా నిద్రపోయేవాడు... మొగుడు వేడొక్క నిద్రరాకపోవటం అన్టూ వుండేదిగాను, తనని... మనస్ఫూర్తిగా ప్రేమిస్తూ భర్తేసర్వస్వం అనుకునే తన అర్ధాంగి మనస్సుకి బాధ కలగకుండా చూసుకోటం తనధర్మం... అనుకునే వాడు వాసు..

కొడుకునిచూస్తే ఈ ఒక్కవిషయానికి మాత్రం ఆది నారాయణగారికి చాలా చికాకుగా వుండేది. వెధవ... I.A.S. పాసైనాడు- వెయ్యి రూపాయలు జీతం తెస్తున్నాడు... కాని... వ్యక్తిత్వంలేదు. అనుకునేవాడు. ఆ రోజు విమల కళ్ళు తిరిగి పడిపోయింది- తలకి కాస్త బలంగానే దెబ్బ తగిలింది-

(సశేషం)